


# మనం

## మెదక్ | సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం | 14 | సెప్టెంబర్ | 2025 | పేజీలు 7 | www.manamepaper.com




## జాతీయ లోక్ అదాలత్‌లో 207 కేసులు పరిష్కారం

జహీరాబాద్ పట్టణంలోని సుభాష్ గంజ్ ప్రాంతంలోని సీనియర్, జూనియర్ కోర్టు ప్రాంగణంలో శనివారంనాడు వేర్వేరుగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో మొత్తం 207 కేసులు పరిష్కారం కాగా, ఆయా కేసుల్లో మొత్తంగా 89 లక్షల 72వేల 630 రూపాయలు వసూలయ్యాయి.

2వ పేజీ..



## 25 ఏళ్లుగా గురుపూజోత్సవం..

# ప్రశంసనీయం

2వ పేజీ..

**మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

**ఎమ్మెల్యే 'గూడెం' ఆధ్వర్యంలో ఘనంగా ప్రైవేట్ పాఠశాలల గురుపూజోత్సవం**

**200 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం**

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి**

**గురువులు సమాజ మార్గదర్శకులు : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

ఒక దేశ భవిష్యత్తు నిర్మాణం తరగతి గదిలోనే జరుగుతుందని.. అలాంటి గురువులను గత 25 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకల ద్వారా గౌరవించడం అభినందనీయమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు..ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని అభినందించారు. శనివారం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో పటాన్ చెరు నియోజకవర్గస్థాయి ప్రైవేటు పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించారు.



## బీఆర్ఎస్ బాటలోనే

# కాంగ్రెస్ ప్రభుత్వం

**అనాలోచిత నిర్ణయంతో కేబుల్ ఆపరేటర్లకు నష్టం**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ సీ.అంజిరెడ్డి**

రామచంద్రపురం, సెప్టెంబర్ 13(మనం న్యూస్) : రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత బిఆర్ఎస్ బాటలోనే నడుస్తోందని పట్టభద్రుల ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి విమర్శించారు. కేబుల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారం కోసం ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నా కు బీజేపీ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో.. శనివారం

- మిగతా 2లో..

## జిల్లాలో తగ్గిన డెంగ్యూ

**డిఎంహెచ్ఓ డాక్టర్ నాగ నిర్మల**

సత్ఫలితాలు ఇస్తున్న జ్వర సర్వేలు

అవగాహన కార్యక్రమాలు

2వ పేజీ..



## 25 ఏళ్లుగా గురుపూజోత్సవం..

# ప్రశంసనీయం

రామచంద్రపురం, సెప్టెంబర్ 13(మనం న్యూస్) : ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ప్రైవేటు పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రారంభమైన తన జీవితం నేడు పార్లమెంటు సభ్యుడు వరకు ఎదగడం వెనక ప్రధాన కారణం..తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులదే అని ప్రశంసించారు. ప్రస్తుత సమాజంలో మొబైల్ వాడకం అత్యంత ప్రమాదకరంగా మారిందని తెలిపారు. టెక్నాలజీని మనిషి ఎదుగుదలకు ఉపయోగించుకుంటే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని.. అదే టెక్నాలజీని దుర్వినియోగం చేస్తే సమాజానికి ముప్పు వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పదవ తరగతి పిల్లవాడు సైతం తనకు దొరకని వస్తువు కోసం తోటి విద్యార్థిని హత్య చేసే దారుణమైన పరిస్థితులు ఏర్పడడం ఆ విద్యార్థి మానసిక పరిస్థితికి అర్థం పడుతోందని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తన తరగతి గదిలోని ప్రతి విద్యార్థి చదువుతోపాటు మానసిక ప్రవర్తన పై ఎప్పటికప్పుడు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని కొనియాడారు. విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు, కుటుంబ బంధాలు, సమాజంలో వస్తున్న మార్పులను తెలియజేస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో అధిక శాతం పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నారని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలల ద్వారా పోటీ ఏర్పడుతున్నప్పటికీ ప్రైవేటు పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయని అభినందించారు.. ప్రతి రంగంలో పటాన్ చెరు నియోజకవర్గానికి వన్నెతెచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు..ప్రభుత్వ ప్రైవేటు తేడా లేకుండా గత 25 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తూ ఉపాధ్యాయులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రైవేట్ పాఠశాలల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో 207 కేసులు పరిష్కారం




జహీరాబాద్ సెప్టెంబరు 13 మనం న్యూస్: జాతీయ లోక్ అదాలత్ లో సీనియర్ కోర్టు విభాగంలో 89 బ్యాంకు పియల్సి కేసులు, 14 సైబరు క్రైం కేసులు, 6 సివిల్ కేసులు పరిష్కారం కాగా మొత్తంగా 89 లక్షల,08వేల,130 రూపాయలు వసూలు అయ్యా యని, అలాగే ప్రిన్సిపల్ జూనియర్ కోర్టు, ఎడియం కోర్టు విభాగంలో కలిపి 8 సివిల్ కేసులు, 44 క్రిమినల్ కాంపౌండు కేసులు, 37 అడ్మిషన్ కేసులు, 9 ఎక్సయిజ్ కేసులు పరిష్కారం అయ్యాయని 64 వేల,500 లో రూపాయలు వసూలు అయ్యాయని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ జి. కవితా దేవి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో తమతో పాటు జహీరాబాద్ జూనియర్ సివిల్ జడ్జీ, కమ్ జ్యాడిషియల్ మేజిస్ట్రేటు ఆఫ్ ఫస్ట్ క్లాస్ మొహమ్మద్ అబ్దుల్ ఖలీల్, జహీరాబాద్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ కమ్ జ్యాడిషియల్ మేజిస్ట్రేటు ఆఫ్ ఫస్ట్ క్లాస్ డి.బ్లెస్సీ, జహీరాబాద్ డిఎస్పీ బానోత్ సైదా నాయక్, స్థానిక బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్, ప్రముఖ న్యాయవాది గోపాల్, శంకర్ ముదిరాజ్, మాణిక్ పాటిల్పాల్గొన్నారని సీనియర్ సివిల్ జడ్జీ జి. కవితాదేవి పేర్కొన్నారు.



# జిల్లాలో తగ్గిన డెంగ్యూ కేసులు

### డిఎంహెచ్ఓ డాక్టర్ నాగ నిర్మల



సంగారెడ్డిసెప్టెంబర్ 13 మనం న్యూస్ ప్రతినిధి : సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జిల్లాలో చేపట్టిన జ్వర సర్వే, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయని జిల్లా వైద్యాధికారి (డిఎం అండ్ హెచ్ ఓ) డాక్టర్ నాగ నిర్మల తెలిపారు. గత ఏడాది తో పోలిస్తే ఈ ఏడాదిలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గుముఖం పట్టిందన్నారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధుల వ్యాప్తి చాలా వరకు తగ్గుముఖం పట్టిందన్నారు. గత ఏడాది జూలై వరకు డెంగ్యూ కేసులు 236 నమోదు కాగా ప్రస్తుత సంవత్సరంలో ఆగస్టు నెల చివరి వరకు 151 కేసులు మాత్రమే నమోదు అయ్యాయి అన్నారు. జిల్లాలో జూలై నెలలో 38 ,511 ఇండ్లలో జ్వర సర్వే జరుపగా ఆగస్టు నెలలో 25,539 ఇండ్లలో జులసర్వే జరిపినట్లు సెప్టెంబర్ 11 వరకు సెప్టెంబర్ నెలలో 11,134 ఇండ్లలో జ్వర సర్వే కార్యక్రమం పూర్తయినట్లు డిఎం అండ్ హెచ్ ఓ తెలిపారు. జిల్లాలో డెంగ్యూ కేసులు తగ్గగా జ్వరం, డయేరియా కేసులు మాత్రం కొద్దిగా ఎక్కువగా నమోదవుతున్నాయని ఇవి మానసిక మరియు పర్యావరణ సంబంధిత సమస్యలకు సూచనగా డి ఎం అండ్ హెచ్ ఓ పేర్కొన్నారు. జిల్లాలో మలేరియా , జే ఈ చికెన్ గున్యా కేసులు చాలా తక్కువగా ఉండడం హర్షించదగ్గ విషయం అన్నారు. 2025 సంవత్సరానికి సంబంధించి సీజనల్ వ్యాధుల, జ్వరము మరియు డయేరియా కేసులో నెలవారి మార్పులు గ్రాఫ్లను చూస్తే జూలై ఆగస్టు నెలలో డెంగ్యూ వ్యాధులు ఎక్కువగా ఉండగా జ్వరం కేసులు మొత్తం సంవత్సరంలో స్థిరంగా ఉన్నట్లు జిల్లా వైద్యాధికారి ఒక ప్రకటన లో తెలిపారు.

# బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

రామచంద్రపురంలోని తన స్వగృహంలో ఉమ్మడి మెదక్ నిజాంబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డిని ముందస్తుగా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల తెలంగాణ ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్, చిన్న స్థాయి కేబుల్ ఆపరేటర్లు తీవ్ర ఇబ్బందులుహాపడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు తీవ్రంగా నష్టపోతున్నారని, వారిని ఆదుకొనే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఆరోపించారు.

# సెప్టెంబర్ 29న బతుకమ్మ, అక్టోబర్ 2న దసరా

### పట్టణ పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయం

### పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రపురం, సెప్టెంబర్ 13 (మనం న్యూస్) : పటాన్ చెరు డివిజన్ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగను సెప్టెంబర్ 29న, దసరా పండుగను అక్టోబర్ 2వ తేదీన నిర్వహించుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించారు. శనివారం ఉదయం పటాన్ చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామ స్వామి దేవాలయంలో పండుగ తేదీలపై స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెప్టెంబర్ 29వ తేదీన సాయంత్రం పట్టణంలోని సాకి చెరువు కట్టపై సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 2వ తేదీ సాయంత్రం 05:00 గంటలకు జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ద్వజారోహన నిర్వహించి, జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో శమీ చెట్టుకు పూజలు నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం సాయంత్రం ఏడు గంటలకు మైత్రి మైదానంలో మహిషాసుర దహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీలు జైపాల్, మాణిక్యం, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపానదేవ్, నరసింహ చారి, నర్రా బిక్షపతి, ప్రకాష్ రావు,పటాన్‌చెరు పట్టణ పుర ప్రముఖులు, పురోహితులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




## పుంజు తోక పుస్తకావిష్కరణ

### రిటైర్డ్ ఐపిఎస్‌డిజిపి కొత్తకోట శ్రీనివాసరెడ్డి

సదాశివపేటసెప్టెంబర్ 13 మనం న్యూస్ సదాశివపేట మండలం వెల్టూరు గ్రామ శివారులోని హనుమాన్ ఆలయం ఆవరణలో కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఐపీఎస్, డీజీపీ రిటైర్డ్ తెలంగాణ రాసిన పుంజు తోక పుస్తకాన్ని రిటైర్డ్ ప్రిన్సిపాల్ పీజీ సెంటర్ నల్గొండ నరసింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇంతవరకు ఒక పోలీస్ అధికారిగానే కాకుండా ఒక రచయితగా మరియు అధ్యాపకునిగా సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి మాట్లాడుతూ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అధ్యాపకునిగానే కాకుండా ఒక పోలీస్ అధికారిగా సమాజానికి సేవలు చేశారని అన్నారు. పుస్తక రచయిత కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమక్షంలో పుంజుతోక పుస్తకావిష్కరణ జరగడం ఆనందదాయక మని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి కృషిచేసిన సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మేడ్చల్ మల్కాజ్గిరి టీజీఎస్ పీడీసీఎల్ యం.ప్రభుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాధికారి మరియు అడ్వకేట్ డి.అంజయ్య, షౌకతలి, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు రుక్మారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు హనుమయ్య మరియు ఉస్మానియా నల్గొండ పిజి సెంటర్ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ భూబాధితులకు న్యాయం చేయండి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కే. రాజయ్య



మనం న్యూస్ కొండాపూర్ : త్రిబుల్ ఆర్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కే. రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం సంగారెడ్డి జిల్లాలోని కొండాపూర్ మండల పరిధిలో గల గంగారం గ్రామ రెవెన్యూ శివన్న గూడెం గ్రామంలో రైతులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా కే.రాజయ్య మాట్లాడుతూ.. కొండాపూర్ మండలంలోని గిర్మాపూర్, అలియాబాద్, మారేపల్లి, మాచేపల్లి,గంగారం శివన్న గూడెం, రాంపూర్ తండా గ్రామ పరిధిలో త్రిబుల్ ఆర్ రోడ్ లో భూములు ఆయా గ్రామాల రైతులు తాత ముంతాతల నుండి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నటువంటి భూములను ఈరోజు త్రిపుల్ ఆర్ రోడ్ తోటి భూములను తీసుకుంటే మేము వ్యవసాయము ఏడ చేయాలి దేశానికి అన్నం పెట్టే రైతన్న అంటూ చెబుతున్న ప్రభుత్వాలు ఆ రైతన్న జీవనం సాగిచ్చేటటువంటి భూమిని ఈరోజు ప్రభుత్వాలు రింగురోడ్ల పేరు మీద బడా కంపెనీల పేరు మీద భూములను లాక్కొడము రైతులను రోడ్డుపైన పడేసే పరిస్థితి తీసుకు వస్తా ఉన్నారు ఏ రైతు అయింతే భూములు కోల్పోయాడో ఆ భూములకు ప్రథమయంగా భూములు కల్పించాలి కోల్పోయిన రైతులకు జీవనోపాధి కల్పించాలి 2013 చట్ట ప్రకారము బయట మార్కెట్ వ్యాల్యుకి మూడంతలు గాని కలిపి రైతుకు వచ్చే విధంగా అధికారులు చూడాలి పెద చిన్న సన్నకారు రైతుల భూములే చాలా కోల్పోతున్నారు ఉదాహరణకు సింగూరు డ్యాములు భూములు కోల్పోయినటువంటి రైతులు ఇప్పటివరకు అడ్డల పైన కూలీలుగా మారినారు పట్టా భూములలో ఆర్.ఆర్.ఆర్ రోడ్డు కోల్పోకుండా నిరుపేద రైతులను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్ఆర్ఆర్ లో పట్టా భూములు కోల్పోవడంతో మండలంలోని రైతులు రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను సంతృప్తి చేసే విదంగా ఆర్ ఆర్ ఆర్ విధానాలు ఉండాలని సూచించారు. గ్రామ రైతు వినోద్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్ఆర్ఆర్ లో కోల్పోతున్న భూములను ఆలైన్మెంట్ చేంజ్ చేయాలని మేము మేము సమాజంలో కొద్దిగా గొప్ప వ్యవసాయం చేసుకొని అందరిలా సమాజంలో కలిసిపోయే టట్టు జీవిస్తా ఉన్నాం కానీ ఇప్పుడు త్రిబుల్ ఆర్ఆర్ రోడ్డు మా భూములలో నుండి వెళ్లడం వలన మేము ఇంకా దిగిన స్థితికి పోవాల్సిన పరిస్థితి వస్తుంది కాబట్టి ఏదేమైనా సరే మా భూములలో రింగురోడ్ తీసుకపోకుండా శివన్న గూడెం రైతులకు మాతోపాటు భూములు కోల్పోతున్నటువంటి రైతులకు న్యాయం చేయాలని అధికారులకు ప్రభుత్వాలకు కోరుకుంటున్నాం లేని పక్షాన గ్రామాలలో ఉన్నటువంటి రైతులందరూ ఏకతాటిపైకి తీసుకొచ్చి సీఎం క్యాంపు ఆఫీస్ వరకు వస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంజయ్య గొబ్రా పకీర రాజు మాణిక్ రెడ్డి వినోద్ శివరాం తదితరులు పాల్గొన్నారు



# రుద్రారం శ్రీ గణేష్ దేవస్థానానికి భజన సామాగ్రి విరాళం

పటాన్చెరు 13సెప్టెంబర్ మనం న్యూస్ : సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని రుద్రారం గణేష్ దేవస్థానానికి సదాశివపేటకు చెందిన మఠం రాచన్న స్వామి భజన సామాగ్రిని విరాళంగా అందజేశారు. ఈ విరాళంలో తబలా సెట్, హార్మోని, తాళాల సెట్లు ఉన్నాయి. ఈ సందర్భంగా, దాత రాచన్న స్వామి రుద్రారం భజన మండలితో కలిసి ఆలయంలో జరిగిన భజన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) లావణ్య ,దేవస్థానం చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు కూడా పాల్గొన్నారు. దాత అందించిన ఈ సామాగ్రి దేవస్థానంలో భజన కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆలయ అధికారులు పేర్కొన్నారు.



# నేడు 'శ్రామిక్ భవన్'లో ఉచిత వైద్య శిబిరం

### అమేదా హాస్పిటల్స్ సౌజన్యంతో కళ్ళు, ఆరోగ్య పరీక్షలు

### ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు సేవలు

### శిబిరాన్ని ప్రారంభించనున్న పటాన్ చెరు సీఐ వినాయక్ రెడ్డి

రామచంద్రపురం, సెప్టెంబర్ 13(మనం న్యూస్): పటాన్ చెరు పట్టణంలోని శ్రామిక్ భవన్ లో ఆదివారం ఆమేదా ఆస్పత్రి సౌజన్యంతో మంజీర విజ్ఞాన కేంద్రం, సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత(కళ్ళు) వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మంజీరా విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు అర్జున్, అబ్దుల్ బాసిత్, సుదర్శన్ రెడ్డిలు తెలిపారు. పటాన్ చెరు ఆమేదా హాస్పిటల్స్హసౌజన్యంతో అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్ నిపుణులైన డాక్టర్ల బృందం ద్వారా కళ్ళు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ ఉచిత వైద్య శిబిరానికి పటాన్ చెరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ వినాయక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారన్నారు. పటాన్ చెరు పట్టణ ప్రజలు, కార్మికులు, కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.




# వినూత్న పరిష్కారాలతో విధాన నిర్ణయాలు

### కౌటిల్య కాలోక్వీలో నిపుణుల సూచన

### విజయవంతంగా ముగిసిన పబ్లిక్ పాలసీ వార్షిక సమావేశం

పటాన్చెరు 13 సెప్టెంబర్ మనం న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం రుద్రారం లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో పబ్లిక్ పాలసీ వార్షిక సమావేశంనిర్వహించారు, ఈ సమావేశంలో ప్రజా విధానాన్ని రూపొందించడం లో అంతర్-విభాగ విధానాలు, వినూత్న పరిష్కారాలు, సహకార ప్రయత్నాలు అవసరమని నిపుణులు అభిప్రాయపడ్డారు. కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) మూడో వార్షిక సమావేశాన్ని 'కౌటిల్య కాలోక్వీ' పేరిట శనివారం విజయవంతంగా నిర్వహించింది. 'అస్థిర, అనిశ్చిత, సంక్లిష్టమైన, అస్పష్టమైన (వీయూసీఏ) ప్రపంచం ద్వారా మార్గనిర్దేశనం' ఇతివృత్తంగా నిర్వహించిన ఈ సదస్సు ప్రపంచ, జాతీయ సవాళ్లను ఎదుర్కోవడానికి ఆలోచనాపరులు, పండితులు (స్కాలర్లు) అభ్యాసకులు, విద్యార్థులను ఒకచోట చేర్చింది. రోజంతా జరిగిన ఈ కార్యక్రమంలో ప్యానెల్ చర్చలు, పత్ర సమర్పణ, నిర్దిష్ట పనిని పూర్తిచేయడానికి నిర్దేశిత సమయం (పాలసీ స్ప్రింట్) తదితరాలు ఉన్నాయి. జ్ఞాన మార్పిడి, విధాన ఆవిష్కరణలకు క్రియాశీలకమైన వేదికగా ఈ సమావేశం తోడ్పడింది. 'భారతదేశానికి ఫిన్ టెక్ ముందుకు సాగే మార్గం', 'స్థిరమైన భవిష్యత్తు: వీయూసీఏ ప్రపంచంలో వాతావరణ విధానం' పేరిట ప్యానెల్ చర్చలను నిర్వహించారు. ఫిన్ టెక్ చర్చలో ఇండియా బ్లాక్ చైన్ ఫోరం అధ్యక్షుడు ప్రసన్న లోహర్, మాస్టర్ కార్డ్ దక్షిణాసియా అధిపతి అభిషేక్ లాహిరి, డీవీజీ గ్రూపు వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి రాఘవన్ వెంకటేశన్ పాల్గొన్నారు. ఈ చర్చలను కౌటిల్య అసిస్టెంట్ డీన్ (పరిశోధన) డాక్టర్ అమ రేంద్ర పాండే సమన్వయం చేశారు. స్థిరమైన భవిష్యత్తుపై జరిగిన చర్చలో క్లైమేట్ ట్రెండ్స్ డైరెక్టర్ ఆర్తి ఖోస్లా, ఏథర్ ఎనర్జీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సుబ్రతా మిత్రా, సస్టైనబిలిటీ సొల్యూషన్ రీసైకల్ లీడ్ డాక్టర్ స్వాతి సింగ్ పాల్గొన్నారు. ఆయా చర్చలలో ప్రధానంగా వాతావరణ మార్పు, పర్యావరణ, సామాజిక పాలన (ఈఎస్జీ) కార్యక్రమం, ఆర్థిక వృద్ధి, సామాజిక సమానత్వం, పర్యావరణ బాధ్యతలను పరిశీలించడంతో పాటు కార్బన్ సుంకాలు, స్థిరమైన వాణిజ్య పద్ధతులు వంటి ప్రపంచ విధానాల గురించి చర్చించారు.

ఆర్థిక స్థితిస్థాపకత, ఈఎస్జీ విధానాలు, డిజిటల్ గవర్నెన్స్, కృత్రిమ మేధస్సు (ఏఐ), జియోపాలిటిక్స్, సమ్మిళిత పాలన వంటి ఇతివృత్తాలపై విద్యార్థులు, పరిశోధకులు, విద్యావేత్తలు పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఇక పాలసీ స్ప్రింట్ లో స్థిరత్వం, పట్టణ పాలన, సాంకేతిక అంతరాయంపై దృష్టి సారించి, వినూత్నమైన, ఆధార సహిత, అందుబాటులోని విధాన ప్రతిపాదనలను రూపొందించారు. అంతేగాక, జట్ల మార్గదర్శక త్వం, నిపుణుల అభిప్రాయం, విధాన అభ్యాసకుల తో పరిచయాలను పొందారు. ఈ చర్చలు, చొరవల ద్వారా కార్యాచరణపై లోతైన అవగాహన తో పాటు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే విధాన సిఫార్సులను రూపొందించడానికి ప్రయత్నించారు. ఈ సమావేశం నుంచి వెలువడే ఆలోచనలు భవిష్యత్తు పద్ధతులను తెలియజేస్తాయని, సమ్మిళిత, డేటా-ఆధారిత, స్థిరమైన పాలన చట్రాలను పెంపొందిస్తాయని కేఎస్ పీపీ విద్యార్థులు భావిస్తున్నారు.



# రాజీయే రాజమార్గం

**జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ భవాని చంద్ర**



సంగారెడ్డి సెప్టెంబర్ 13 మనం న్యూస్ ప్రతినిధి. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్టు లో శనివారం నాడు జాతీయా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు భార్య భర్తల చిన్నచిన్న వివాదాలు ఎక్సైజ్ కేసులు బ్యాంకు కేసులు తదితర ఏసీలు రాజీ చేయదగ్గ కేసులు ఇరువార్గాలు లోకాగాల ద్వారా రాజీ కుదిరించుకోవచ్చని అన్నారు క్షణికావేశంలో ఇరువర్గాల చిన్నచిన్న తగాదాల పడి కేసులు నమోదు జరిగి కోర్టుల చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేయకుండా కోర్టులో తమపై ఉన్నటువంటి కేసులను రాజు చేసుకొని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలని అన్నారు ఈ కేసులో సుమారు 4334 కేసులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఎస్పి సత్తయ్య గౌడ్ కోర్టు సిబ్బంది న్యాయవాదులు బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు





# ఆర్టీసీలో యాత్ర దానం

**హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకన్న**

హుస్నాబాద్/ సెప్టెంబర్ 13(మనం న్యూస్) ఆనందదాయకమైన రోజుల్లో అనాధలు నిరాశ్రయులు వృద్ధులు అంగవైకల్యం కలవారు నిరుపేద విద్యార్థులను విహారయాత్రలకు తీసుకువెళ్లేందుకు ఆర్టీసీ యాత్ర దానం ప్రారంభించిందని హుస్నాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మానవ సంబంధాల వారధి మానవత్వం బహుమతి నినాదంతో వ్యక్తుల పుట్టినరోజులు వివాహ వార్షికోత్సవాలు పండుగలు ఇతర శుభకార్యాలు లాంటివాటికి యాత్ర దానం ఉపయోగపడుతుందని చెప్పారు. కార్పొరేట్ సంస్థలు ఎన్ఆర్ఐలు ఎన్జీవోలు స్పాన్సర్ చేసి పైన పేర్కొన్న అనాధలు నిరాశ్రయులు తదితర కేటగిరిలోని వారిని విహారయాత్రలకు తీసుకువెళ్లే అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్రంలోని సుప్రసిద్ధ క్షేత్రాలు పర్యాటక స్థలాలను వీక్షించేందుకు దాతలు చెల్లించే విరాళం ఆధారంగా కిలోమీటర్లను బట్టి సూపర్ లగ్జరీ ఎక్స్ ప్రెస్ పల్లె వెలుగు లాంటి బస్సులను విహారయాత్రలకు సంస్థ ఏర్పాటు చేస్తుందన్నారు టూరు ప్రారంభానికి వారం రోజుల ముందు హుస్నాబాద్ ఆర్టీసీ బస్సు డిపోలో గాని బస్సు స్టేషన్ కంట్రోలర్ ను గాని సంప్రదించాలన్నారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యాతా లోపం

**సైడ్ బర్మ్ కొట్టుకుపోయి తండావాసుల అవస్థలు**

**గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలి**

**అక్కన్నపేట మండలం బిజెపి అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి**

హుస్నాబాద్/అక్కన్నపేట,సెప్టెంబర్13(మనంన న్యూస్) : అక్కన్నపేట మండలంలోని ముంజనాయక్ తండా నుంచి స్టేషన్ జనగామ కు, మైసమ్మవాగు తండా నుంచి కుందన్ వానిపల్లికి కలుపుతూ నిర్మించిన తారు రోడ్డుకిరువైపులా సైడ్ బర్మ్ మట్టి పనిలో నాణ్యత లేకపోవడంతో వర్షానికి కొట్టుకుపోయి రోడ్డు అడుగు భాగంలో లొంద ఏర్పడి రోడ్డు కట్టయ్యే ప్రమాదం ఉందని అక్కన్నపేట మండల బిజెపి అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి అన్నారు. సదరు రోడ్డు నిర్మాణపు పనులను శనివారం నాయకులతో కల్సి మహేందర్ రెడ్డి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించని గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నిత్యం తాండవాసులు,ప్రయాణికులకు ఇబ్బందిగా ఉందని సంబంధిత అధికారులు వెంటనే కొట్టుకుపోయిన రోడ్డును మరమ్మత్తు చేయాలని కోరారు. కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ వేణుగోపాలరావు, మండల ప్రధాన కార్యదర్శి మడక రవికుమార్,ఎస్టి మోర్చా సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు నునావత్ మోహన్,భీముడు, కిషన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# నేడు చండీ క్షేత్రపాలక హెూమం

**కాలభైరవ ఉపాసకులు, క్షేత్ర నిర్వాహకుడు బ్రహ్మశ్రీ శ్రీకాంతాచార్య**

హుస్నాబాద్/సెప్టెంబర్13(మనం న్యూస్): హుస్నాబాద్ మండలంలోని ఉమ్మాపూర్ భైరవ గుట్టల్లో కొలువై ఉన్న చండీ క్షేత్రపాలక కాలభైరవ స్వామి సన్నిధిలో అష్టమి సంయుక్త ఆదివారం సందర్భంగా హెూమ జపాది క్రతువులు నిర్వహిస్తున్నట్లు కాలభైరవ ఉపాసకులు క్షేత్ర నిర్వాహకులు బ్రహ్మశ్రీ పోలోజు శ్రీకాంతాచార్య తెలిపారు. ఉదయం గం.11లకు యజ్ఞ హెూమం నిర్వహిస్తామని,అనంతరం భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలుంటాయన్నారు. మహిమాన్వితమైన ఈ క్షేత్రంలో భక్తుల కొంగుబంగారమై పిలిస్తే పలుకుతున్న స్వామి వారి అనుగ్రహం పొందేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కాలభైరవ స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఇంటర్ బోర్డు భూముల ఆక్రమణ

## ఆక్రమణలు కూల్చేసిన హైడ్రా

హైదరాబాద్ద్,సెప్టెంబరు13 : రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధి సర్వే నంబర్ 217లోని 12 ఎకరాల భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను హైడ్రా (అధికారులు కూల్చివేశారు. 2011లో ఈ భూములను బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్కు ప్రభుత్వం కేటాయించింది. వీటిని ఇటీవల ఓ నిర్మాణ సంస్థ కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టింది. ఈక్రమంలో ఫిర్యాదు అందుకున్న హైడ్రా చర్యలు తీసుకుంది.

# మెట్రోలో యువకుడి అసభ్యత

## వైరల్‌గా మారిన సోషల్ మీడియా వీడియో

హైదరాబాద్,సెప్టెంబరు13 : మెట్రోలో ఓ యువకుడు అసభ్యకరమైన పని చేసిన సంఘటన కలకలం రేపింది. రద్దీగా ఉన్న మెట్రో బోగీలోకి ఓ యువకుడు ఎక్కి, ప్యాంట్ జిప్ తీసి ఓ యువతిని వెనుక నుంచి తాకుతూ శునకానందం పొందాడు. పక్కనున్న ఓ ప్రయాణికుడు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇది ఎప్పుడు, ఏ స్టేషన్ లో జరిగిందో తెలియాల్సి ఉంది, అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. పబ్లిక్ లో ఇలా చేయడం చాలా అవమానకరమని మండిపడుతున్నారు. ఇలాంటి సంఘటనలు విదేశాలలో మాత్రమే జరిగేవని, ఇప్పుడు భారత్ లో జరగడం మన సంప్రదాయలకు ముప్పు వాటిల్లుతుందున్నారు.

# హద్నూర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించండి

## లోక్ సభ సభ్యులు శేట్కార్ కు గ్రామ సమస్యలపై వినతిపత్రం అందజేసిన యువనేత ముర్తు

## గ్రామ సమస్యల పరిష్కారానికి ఎంపి సురేష్ శేట్కార్ హామి

జహీరాబాద్ సెప్టెంబరు 13 మనం న్యూస్: న్యాల్ కల్ మండలంలోనే అతిపెద్ద గ్రామమైన హద్నూర్ గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుతూ ఆ గ్రామ యువజన కాంగ్రెస్ కమిటీ నాయకులు మీర్ మొహమ్మద్ జహీరొద్దిన్ అలీ ముర్తుజా జహీరాబాద్ లోక్ సభ సభ్యులు సురేష్ కుమార్ శేట్కార్ కు శనివారంనాడు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన హద్నూర్ నుంచి నేరుగా హైదరాబాద్ లోని జహీరాబాద్ ఎంపి స్వగృహానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు.తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారంనాడు స్థానిక పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ ను హాద్నూర్ గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు మీర్ జహీర్ మూర్తుజా మర్యాదపూర్వకంగా కలిసి, గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని



విన్నవించారు. గతంలో కూడా లోక్ సభ సభ్యులుగా ఉన్నప్పుడు కూడా హద్నూర్ గ్రామ సమస్యలను పరిష్కరించారని, తమ గ్రామంలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషను కార్డులు మంజూరు చేసి, మరింత మందికి లబ్ది చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యావంతులు, యువతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపి శేట్కార్ కు కోరగా పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి, ఈ విషయాన్ని వివారిస్తానని తెలిపారు.

ఈ సందర్భంగా హద్నూర్ గ్రామ య-ువజన కాంగ్రెస్ నాయకులు మీర్ జహీరోద్దీన్ అలీ మూర్తుజా, జీషాన్ పటేల్ శేట్కార్ కు శాలువా కప్పి, బొకేతో ఘనంగా సత్కరించారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో భూపోరాటాలు

## ఏచూరి ప్రథమ వర్ధంతి సభ

## ముఖ్య వక్త కామ్రేడ్ బి.వెంకట్

జహిరాబాద్ సెప్టెంబరు 13 మనం న్యూస్: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ ముఖ్య వక్తగా పాల్గొని, మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో భారతదేశంలో ముందు భాగాన నిలిచారని కొనియాడారు.ఆయన చూపిన బాటలో ప్రజా సమస్యల పరిష్కారమయ్యేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఏచూరి రాజ్యసభలో భారత ప్రజానికం ఎదుర్కొంటున్న ఎన్ని అంశాలపై కులంకషంగా చర్చించి చట్టాలు చేసే దాంట్లో ముందు వరుసలో ఉన్నారని ఉద్ఘాటించారు. భూములు కోల్పోయి నిర్వాసితులవుతున్న వారందరి పట్ల ప్రభుత్వాలకు అనేక సూచనలు, సలహాలు చేస్తూ 2013 భూసేకరణ చట్టం తేవడంలో కీలకపాత్ర వహించారని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడ ప్రభుత్వం భూసేకరణ జరిపిన భూ సేకరణ చట్టం ప్రకారం ఉ



ద్యోగ ఒప్పో ప్రజలకు నష్టపరిహారం వస్తుందంటే ఏచూరి కృషి ఎంతో ఉందని గుర్తించాలని అన్నారు.ప్రతిపక్షాలు కూడా గుర్తుంచుకునే విధంగా అందరి మన్ననలు పొందిన వ్యక్తిగా సీతారాం ఏచూరి గారు చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. గొప్ప కుటుంబంలో పుట్టి అట్టడుగు వర్గాల కోసం తన జీవితమంతా ధారపోసినటువంటి వ్యక్తిగా ఏచూరి అందరి మన్ననలు పొందారని అన్నారు. ఏచూరి చూపిన బాటలో పయనించి, భూములు పంచాలని, ఇళ్ల స్థలాలు అర్హులందరికీ ఇవ్వాలని, నిర్వాసితులకు చట్ట ప్రకారం నష్టపరిహారంతోపాటు పునరావసం కల్పించాలని కోరారు.సంక్షేమ పథకాలు ప్రజలందరికీ దక్కే విధంగా పోరాడడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళులని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి. రాంచందర్,ఎం.నర్సిములు, చంద్రన్న, దశరథ్, సంగన్న, ఏసోబు, శేఖర్, రాజు, సుజాత, షబానా, సుకుమార్, నర్సిములు, తుల్జారాం, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.





# చీకటి నుండి వెలుగులోకి

**జహీరాబాద్ మండలం, రాయిపల్లి చౌరస్తా వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసిన డిటిపిఎల్, ఎన్‌హెచ్‌ఏఐ సంస్థలు**

**ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు**





జహీరాబాద్ సెప్టెంబరు 13 మనం న్యూస్: జహీరాబాద్ మండలం రాయిపల్లి (డి) గ్రామ చౌరస్తా వద్ద రాత్రి సమయంలో వెలుతురు లేక రోడ్డు క్రాస్ చేస్తూ అనేక ప్రమాదాలు జరిగాయి. మరణాలు కూడా సంభవించాయి. పై విషయాన్ని డెక్కన్ టోల్ వేస్ ప్రైవేట్ లిమిటెడ్ (డిటిపిఎల్) సంస్థ, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ఏఐ ) వారికి సంప్రదించి హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు గ్రామ అభివృద్ధి ఆలోచన కలిగిన కొందరం కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది.

వెంటనే గ్రామానికి హైమాస్ట్ లైట్లు మంజూరు చేసి, అమర్చిన శుభ సందర్భంగా మా గ్రామం తరపున రాయిపల్లి (డి) చౌరస్తా వద్ద సహకారం చేసిన డెక్కన్ టోల్ ప్లాజా ప్రతినిధులు సేఫ్టీ మేనేజరు జి. నాగరాజు, మెయింటెనెన్స్ మేనేజరు ఎం. కోటేశ్వర్ రావు ఎలక్ట్రికల్ ఇంజనీరు జె. రామకృష్ణ లను గ్రామ చౌరస్తా వద్దకు సాదరంగా ఆహ్వానించి, శాలువా, పూలదండలతో పాటు చిగురించే మొక్కలతో, కృతజ్ఞతా సందేశాలు పంచి ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా హాజరైన జహీరాబాద్ రూరల్ ఎస్ఐ ఎం. కాశీనాథ్ మాట్లాడుతూ హైమాస్ట్ లైట్ల ఏర్పాటు దాతలను అభినందిస్తూ గ్రామ-స్థులు కూడా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ డ్రైవింగ్ చెయ్యాలని సూచించారు.

ప్రాణం ఒక కుటుంబానికి భరోసా, అలాంటి ప్రాణాన్ని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయిపల్లి (డి) గ్రామస్థులు, వివిధ పార్టీల నాయకులు, పలు ప్రాంతాల ప్రజలు పెద్దఎత్తున హాజరై, విజయవంతం చేశారు .

## కార్మికుల హక్కులను కాలరాస్తూ..

# జాబ్ మేళాలు నిర్వహించడం సబబా?

జహిరాబాద్ సెప్టెంబరు 13 మనం న్యూస్: జహీరాబాద్ ప్రాంతంలోని పలు పరిశ్రమల యాజమాన్యాలు ఓ పక్క కార్మికుల హక్కులను కాలరాస్తూనే మరోపక్క జాబ్ మేళాలు నిర్వహించడం సబబా అని జాగో తెలంగాణ వ్యవస్థాపకులు, మాజీ కౌన్సిలరు పి.రాములు నేత ముక్కుసూటిగా ప్రశ్నించారు. ఈ ప్రాంతంలోని పరిశ్రమలు మన ప్రాంతానికి అతి సుకుమారమని, దీని వెంటనే మన ప్రాంతానికి కటిక దరిద్రం కూడా ఉన్నట్లు ఆయన ఎద్దేవా చేశారు. ఈ ప్రాంతంలోని కర్మాగారాలు కార్మికులకు నిలువు దోపిడీ చేస్తుంటే ఆ కర్మాగారాలకు ఒకపక్క ప్రభుత్వంచే జాబ్ మేళ నిర్వహించడం శోచనీయాంశమని, బాధాకరమని ఆయన చెప్పారు. ఈ ప్రెస్ గ్రూపులో జాబ్ మేళా అని ఒక ప్రకటన చూస్తుంటే చాలా బాధాకరంగా ఉందని ఆయన విచారం వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్న ఏదో కర్మాగారంలో 200 మంది ఉద్యోగులు కావాలని, వారి వయసు 18 నుండి 25 మధ్యలో ఉండాలని ప్రకటన చేశారని, మరి అదే కర్మాగారంలో ఇదివరకే 18 నుండి 25 సంవత్సరాల మధ్యలో ఉన్న వయసు వాళ్ళు గత 30 సంవత్సరాలకు పైగా పేర్కొన్న కర్మాగారంలో దాదాపుగా 2000 మంది పనిచేశారని ఆయన గుర్తు చేశారు. వారిని సదరు కర్మాగారం వారి శ్రమదోపిడిని, వారి సమయాన్ని, వారి ఆరోగ్యాలను అన్నింటిని కూడా దోపిడీ చేసి, కార్మిక చట్టాలను అన్నింటిని తుంగలో తొక్కి, వారిని రోడ్డుపైకి నెట్టివేశాయని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి ఈనాడు అదే కర్మాగారంలో 200 మంది ఉద్యోగాలు కావాలని ప్రకటన చూస్తుంటే చాలా బాధగా ఉందని రాములు నేత ఆవేదన వ్యక్తం చేశారు. పైన అన్యాయానికి గురైన రెండు వేల మంది కార్మికుల పక్షాన ఈ ప్రాంతంలోని ఏ ఒక్క అధికారి కాని, ఏ ఒక్క రాజకీయ పార్టీ నాయకుడు, కార్మిక సంఘాల నాయకుడు గాని మాట్లాడలేకపోవడం శోచనీయాంశమని,



బాధాకరమైన విషయమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికీ కూడా ఆ కర్మాగారంలో కనీస వేతనాల చట్టాన్ని తుంగలో తొక్కిపెట్టారని ఆయన గుర్తు చేశారు. కార్మిక చట్టాలను కాలరాస్తూ స్థానిక యువతతోనే పని చేయించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ రకంగా యవనస్తులైనటువంటి నవయువకులతోనూ పనిచేయించుకొని, వయోజన వయసులో వారిని కంపెనీ నుండి నెట్టివేస్తే వారి జీవితం దేనికి పనికి రాకుండా పోతుందని వివరించారు. ఇప్పటికే చాలామంది ఈ కర్మాగారం బారిన పడి వారి జీవితాలను పూర్తిగా నాశనం అంటే 45 సంవత్సరాల వయసులో అకారణంగా కర్మాగారం నుండి తొలగిస్తే ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని చెప్పారు. వాస్తవానికి ఈ కర్మాగారంలో తయారయ్యే ఒక వస్తువును ఇక్కడి నుండి వేరొక ప్రాంతానికి తరలించి, కర్మాగారంలో పని లేనట్టుగా చూయించి, తొలగించారని విమర్శించారు. వాస్తవానికి ఇది కాదని ఈ కార్మికుల పక్షాన వారి హక్కుల కోసం 2009 నుండి తాను ఈ కర్మాగారంలో జహీరాబాద్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏర్పాటుచేసి, వీరికి న్యాయమైన హక్కుల కోసం పోరాటం చేశానని, వీరికి క్యాంటీన్ సౌకర్యం కల్పించామని, సేఫ్టీ సౌకర్యం కూడా కల్పించామని తెలిపారు. కనీస వేతనాలు కల్పించామని, కనీస బోనస్ సౌకర్యం సైతం కల్పించినాని వివరించారు. తాను ప్రశ్నించక ముందు ఈ కర్మాగారంలో ఇప్పుడున్న కార్మిక నాయకుడే అప్పుడు కూడా ఉన్నాడని, అతగాడి కంటే ముందు అనేకమంది మహా, మహా యోధులు ఈ కర్మాగారానికి కార్మిక నాయకులుగా ఉన్నారని ఆయన అన్నారు. అయినప్పటికీ తాను కార్మికుల పక్షాన పోరాటం చేయడం మర్చిపోయి కర్మాగారాల యజమాన్యాల మోచేతి నీళ్లు తాగుతూ కర్మాగారాల యాజమాన్యాలతో చేతులు కలుపుతూ ఏ ఒక్కరికి కూడా న్యాయం చేయలేదని, అందుకేనా ఈ ప్రాంతం వాళ్ళ కోసం ఒక అడుగు ముందుకు వేసి, అప్పటి కార్మిక శాఖ మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డిని సెక్రెటేరియట్ లో కలిసి వారి ద్వారా అప్పటి ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ అధికారి మురళి సాగర్ కు ఆదేశాలు ఇప్పించి, జహీరాబాద్ సభ్యురాలు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు జే. గీతారెడ్డి సహకారంతో ఇవన్నీ సాధించడం జరిగిందని గుర్తు చేశారు. తర్వాత క్రమంలో ఏకంగా పరిశ్రమపై కార్మిక శాఖ అధికారులతో తనిఖీలు కూడా చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కర్మాగారంలోకి కార్మిక శాఖ అధికారులు ఎప్పుడు కూడా గేటు లోపల అడుగుపెట్టిన సందర్భం లేదని ఆయన స్పష్టం చేశారు. కేవలం ఇది నా వల్లే జరిగిందని, ఇందుకోసమై ఎవరో ఒకరు ప్రశ్నిస్తున్నారని ఇక్కడ అని చెప్పి ఎక్కడా వీరిని శాశ్వతంగా ఉద్యోగం ఇవ్వాల్సి వస్తుందోనని కర్మాగారం భావించి ఇలాంటి ఘటనలకు పూనుకుంటోందని ఆయన గుర్తు చేశారు. ఇకనైనా ప్రాంతీయ రాజకీయ పార్టీ నాయకుల్లారా, అధికారుల్లారా దయచేసి ఇదివరకు పని చేసిన కార్మికులకు ఏరకంగా న్యాయం చేశారని ప్రశ్నించండని ఆయన పిలుపునిచ్చారు. జహీరాబాద్ ప్రజల పక్షాన నిలబడండని ఆయన కోరారు. జహీరాబాద్ ప్రజా శ్రేయస్సు కోరండని, ఈ కర్మాగారాల మూలంగా మనకు ఎలాంటి లాభం లేదని, ఇప్పటికే వాయు కాలుష్యం పెరిగిపోయి తుమ్మెదలు, సీతాకోక చిలకలు, తేనీగలు, కందిరీగలు, పక్షులు, తదితర పక్షులు ఈ ప్రాంతం నుండి వలసెల్లి పోతున్నాయని, ఈ ఇవి వలస వెళ్లి పోవడంతోనే ప్రాంతీయంగా సరైన పంటలు కూడా పండడం లేదని ఆయన వాపోయారు. దేనికి పనికిరాని వస్తువులను అందులో కొన్ని పనికిచ్చే వస్తువులను కలిపి జహీరాబాద్ ప్రాంతంలో ఉన్న తుక్కు దుకాణలకు ఇవ్వడం జరుగుతుందని, వారు అందులో నుండి పనికి వచ్చే వస్తువులను స్వీకరించి, పనికిరాని వస్తువులను బహిరంగ ప్రదేశాలలో వేసి కాల్చి వేస్తున్నారని, ఈ కాల్చివేసిన బూడిద వర్షాకాలంలో మంచినీళ్లలో చేరి మంచినీరు కాలుష్యానికి గురవుతున్నట్లు, దట్టమైన పొగలు అలుముకొని వాయు కాలుష్యం ఏర్పడి ఉంటుందని, ఈ ప్రాంతంలో జీవిస్తున్న పైన పేర్కొన్న వ్యవసాయనికి తోడ్పాటు ఇస్తున్న జీవులన్నీ తరలిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. 2024- 25 సంవత్సరంలో ఈ ప్రాంతంలో ఒక్క తేనే తెట్టు కూడా కనిపించడం లేదని, దీనంతటికీ ఎవరు కారకులు? ఒకసారి ఓ నా స్థానిక ప్రజాప్రతినిధుల్లారా, అధికారుల్లారా ఆలోచించండి కర్మాగారాలు మనకు అతి సుకుమారమైతే దానితోపాటు కటిక దరిద్రం కూడా దాపురిస్తుందని, ఈ విషయంలో కార్మికులు పునరాలోచించాలని ఆయన పేర్కొన్నారు.